01ATP03_01ATP03.qxd 14-07-2023 PM 11:00 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 15 జూలై 2023 | పేజీలు : 04

ప్రభుత్వం మారితే ఎంతమంది జైలుకు పోతారో !!!

- అంతా అవినీతి మయం
- బీమా ఇవ్వక రైతులను నట్టేట ముంచిన జగన్
- వైసిపికి ఓటు వేస్తే అభివృద్ధిలో వంద సంవత్సరాలు వెనక్కి
- గోనుగుంట్ల సూర్యనారాయణ

విలేకర్లతో మాట్లాడుతున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

ధర్మవరం టౌన్; జూలై 14 ప్రభాతవార్త

వైసిపి పాలన అంతా అవినీతి మయమని, ప్రభుత్వం మారితే ఐఎఎస్‌లు, మంత్రులు, ఎంఎల్‌ఎలు ఎంతమంది జైలుకుపోతారో అంటూ మాజీ ఎంఎల్‌ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ అనుమానం వ్యక్తం చేశారు శుక్రవారం స్థానిక వ్యక్తిగత కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. దోచుకోవడమే పనిగాపెట్టుకుని పాలన చేస్తున్నారని ఆరోపించారు. జగన్‌కు బినామీ అయిన షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీకి అర్హత, అవసరం లేకున్నా రూ.92వేల కోట్లు ఇవ్వడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. 2వేల మెగావ్యాట్ల సెల్ ప్యానల్స్‌ను ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీకి 50 ఎకరాల భూమి సరిపోతుందని, అయితే ఏకంగా 4,500 ఎకరాల భూమి ఇవ్వడంలో అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. మహారాష్ట్రంలో రూ.32వేలతో ట్రాన్స్‌ఫార్మర్లు కొని ఇక్కడ రూ.2 లక్షల వరకూ అమ్ముతున్నారని ఆరోపించారు. ఆ కంపెనీకి రూ.8వేల కోట్లు మిగిల్చారని, ఇదంతా జగన్ జేబులోకి పోయేదేనన్నారు. ప్రతిదానికీ కప్పం కట్టాల్సి రావడంతో రాష్ట్రం నుండి పలు కంపెనీలు తరలిపోయాయని ఆయన గుర్తుచేశారు. 10 లక్షల కార్లను ఉత్పత్తి చేసి అమ్మిన కియా పరిశ్రమ ఏర్పాటులో ప్రధాని నరేంద్రమోడీతో పాటు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుల ఘనతేనన్నారు. మూడు నెలల కిందట పుట్టిన అమిగోస్ కంపెనీకి నేరుగా సంవత్సరానికి రూ.10కోట్లు కట్టబెట్టేందుకు రంగం సిద్ధం అయినట్లు తెలిపారు. ఇసుక, కంకర, గంజాయి, ఎర్రచందనం, మద్యపానం ద్వారా నేరుగా దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఎవడబ్బ సొమ్మని అక్రమంగా దోచుకుంటున్నారని ఆయన నిలదీశారు. పంటల బీమా ఇవ్వకుండా రైతులను నట్టేటముంచారని ఆయన వాపోయారు. నాలుగు సంవత్సరాల నుండి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మొదటి సంవత్సరంలో కొంతమేర వేరుశనగ పండగా మిగతా మూడు సంవత్సరాలలో ఏమాత్రం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఈ సారి వేరుశనగ 70 నుండి 75 శాతం సాగుచేయగా మిగిలిన పంటలు కేవలం 20 నుండి 25 శాతం సాగుచేశారన్నారు. అత్యధిక శాతం పంట సాగుచేసి చేతికి అందని వేరుశనగ పంటకు పంటల బీమా నామమాత్రంగా ఇవ్వడం శోచనీయమన్నారు. నియోజకవర్గంలో రూ.120 నుండి రూ.150లు మాత్రమే బీమా అందడం బాధాకరమన్నారు. బత్తలపల్లి మండలంలో వేరుశనగపంటకు ఒక రూపాయి కూడా బీమా రాలేదని ఆయన వాపోయారు. ఎకరా వేరుశనగ పంటకూ రూ.15,000లు నష్టం వాటిల్లుతుందని ఆయన వాపోయారు. టిడిపి పాలనలో పట్టాదారు పాసుపుస్తుకం ఉన్న ప్రతిరైతుకూ రుణమాఫీ, ఇన్‌పుట్‌సబ్సిడీ, పంటల బీమాల ద్వారా సగటున రూ.1 లక్ష రూపాయలు అందినట్లు గుర్తుచేశారు. కేంద్రం ఇస్తున్న రూ.6వేలు ఇస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం రూ.7వేలు రైతు బరోసాగా ఇస్తోందన్నారు. పులివెందులలో అధికాంగా చీనీతోటల సాగు ఉందని, అందువల్ల చీనీ తోటలకు అధిక శాతం బీమా పరిహారం ప్రకటించారని తెలిపారు. పంటల బీమాకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తోందని చెబుతున్న మాట ఎంతవరకూ నిజమో తెలియదన్నారు. రాష్ట్రంలో డ్రిప్‌పరికరాలు ఇవ్వడం కనుమరుగు అయ్యిందన్నారు. ప్రతిసంవత్సరమూ కేంద్రం డ్రిప్ పరికరాల సరఫరాకు ప్రతి సంవత్సరమూ రూ.1100 కోట్లు ఇస్తోందని తెలిపారు. ఆ నిధులను రైతులకు డ్రిప్ పరికరాలు ఇచ్చేందుకు వెచ్చించకుండా పక్కదారిపట్టించారని ఆయన వాపోయారు. రాష్ట్ర వాటాగా రూ.300కోట్లు ఇచ్చిఉంటే మొత్తం రూ.1400 కోట్లతో రైతులందరికీ డ్రిప్ పరికరాలను ఇవ్వవచ్చని తెలిపారు. రైతులను విస్మరిస్తే తగిన బుద్ధిచెబుతారని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా రైతులకు మేలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హితవుపలికారు. జగనన్న కాలనీల ఏర్పాటులో అవినీతి అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. ఇళ్లను నిర్మించుకోలేని లబ్దిదారులనుండి ఇంటి పట్టాలను బలవంతంగా తీసుకుని ఇతరులకు అమ్ముకుంటున్నారని ఆయన వాపోయారు. నిర్మించిన పునాదులను కూడా లాగేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆవిధంగా ఇంటిపట్టాలను పొగొట్టుకున్న వారు ఇంటిపట్టాతో పాటు ఇంటి పునాది ఫోటోలను తనకు ఇస్తే హైకోర్టులో ఫిర్యాదు చేసి ఇంటిపట్టాలను నిలబెడతామని ఆయన బరోసా ఇచ్చారు. అలాంటి బాదితులు తనను కలవాలని ఆయన కోరారు.

నవరత్నాల ద్వారా వందశాతం లబ్ధి చేకూరాలి

- అధికారులు బాధ్యతగా అభివృద్ధిపనులు పూర్తి చేయాలి
- జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం

మంత్రికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యేలు దుద్దుకుంట, సిద్ధారెడ్డి, శంకర్‌నారాయణ

శ్రీసత్యసాయిజిల్లా,జులై 14, ప్రభాతవార్త ప్రతినిధి:

నవరత్నాలు పథకాల ద్వారా అర్హులైనవారం దరికీ వంద శాతం లబ్ధి చేకూరాలని శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ భవనం నందు పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి గుమ్మనూరు జయరాం అధ్యక్షతన జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయగిరజమ్మ, జాయింట్ కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్‌ఓ కొండయ్య, ఎడిసిసి బ్యాంక్ ఛైర్‌పర్సన్ లిఖిత, పుడా ఛైర్ పర్సన్ లక్ష్మినరసమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పుట్పుటర్తి నియోజకవర్గ అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులు తమ దృష్టికి వచ్చే సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకుచర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలందరికీ మేలు చేసేందుకు తమ ప్రభుత్వం ఉందని ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందని అందుకు అనుగుణంగా అధికారులంతా పని చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడా అవినీతి జరగకుండా చూడాలని, జిల్లా అభివృద్ధి కొరకు పారిశ్రామిక వేత్తలను మరియు ఎన్‌టిపిసి అధికారులతో జిల్లాలోని శాసన సభ్యుల అంగీకారంతో జిల్లా కలెక్టర్ సమక్షంలో తన ఆధ్వర్యంలో ఆగస్టు నెల నందు సమావేశం నిర్వహించాలన్నారు. మైన్స్ అధికారులు జిల్లా ప్లానింగ్ అధికారి, జిల్లా పరిశ్రమల అధికారులు సంయుక్తంగా కలసి అనంతపురం జిల్లాలో సిపిఓ సంప్రదించి మనజిల్లాకు రావాల్సిన నిధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సంబంధి తఅధికారులను ఆదేశించారు. సిఎస్ఆర్‌ఫండ్‌నిధులపై త్వరితగతిన ప్రణాళికలు అమలు చేయాలన్నారు. సిఎస్ఆర్ నిధులద్వారా జిల్లాలోని పలు గ్రామాలను ఎస్‌సి కాలనీలో,గిరిజనుల కాలనీలను అభివృద్ధి చేయవచ్చని, నియోజకవర్గంలో 25 కోట్ల రూపాయలతో 412 సిసి రోడ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని, పుట్టపర్తి అండర్‌డ్రైనేజి స్కీమ్, అమృత పథకం ఫేస్-2 నందు, నల్లమాడ నందు ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు పేద ప్రజలకు సాయం అందించాలనే ఉద్దేశ్యంతో పని చేస్తున్నామని, అధికారులంతా వ్యక్తిగతంగా బాధ్యత తీసుకోవాలని, నియోజకవర్గ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. నియోజకవర్గంలో 193 చెరువులకు నీరందించడం కొరకు భూసేకరణ చేయాలని, గాజుపల్లి,నల్లమాడ రిజర్వాయర్ నిర్మిస్తుండగా, భూసేకరణ పూర్తి చేసి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పనులు చేపట్టాలన్నారు. ముదిగుబ్బ నుండి బుక్కపట్నం వరకు నిర్మిస్తున్న ఎన్‌హెచ్ 342రహదారి పనులు అక్టోబర్ నాటికి పూర్తి కావాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి దీనిపై సమావేశం నిర్వహించాలని, ఎన్‌హెచ్ 716జి రహదారిలో భాగంగా జంక్షన్‌ల ఏర్పాటు కోసం స్థలసేకరణ చేయాలన్నారు. లోవోల్టేజి కారణంగా విద్యుత్‌మోటార్లు కాలిపోతున్నాయని, వచ్చే అక్టోబర్ నాటికి వేగంగా జగరాజుపల్లి, టి.కుంట్లపల్లి, నల్లమాడ వెస్ట్‌గేట్ సబ్‌స్టేషన్‌లు పూర్తి చేయాలని ఇందు కోసం భూమిని గుర్తించాలన్నారు. పుట్టపర్తి జిల్లా కేంద్రం కావడంతో ఇక్కడ 220కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. నియోజకవర్గంలో మండలానికి 300 నుండి 400 విద్యుత్ పోల్స్ ఏర్పాటుచేయాలని, ఓడిచెరువులో ఏర్పాటు చేస్తున్న 132కెవి సబ్‌స్టేసన్ యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం, అభివృద్ధి పనులు చేపట్టడంలో వచ్చే ఒకట్రేండు నెలల్లోగా పురోగతి చూపించాలని, సమీక్షా సమావేశంలో ఇన్‌చార్జ్ మంత్రి, ఎమ్మెల్యే అందించిన సూచనలు, సలహాలను అధికారులు పాజిటివ్‌గా తీసుకోవాలన్నారు. వచ్చే సమావేశం నాటికి అభివృద్ధిలో పురోగతి చూపించాలని, సబ్ స్టేషన్ ఏర్పాటు, ఉపాధిపనులు, కృషి విజ్ఞాన కేంద్రాలకు కేటాయింపు, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యుత్ శాఖలో కొత్తగా 971 విద్యుత్‌ఫోల్‌లు మంజూరుకాగా, వాటిని వెంటనే అవసరమైన చోట ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో 220 కెవి సబ్‌స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలన్నారు. హౌసింగ్ క్రింద జిల్లాలో ప్రాధాన్యత ప్రకారం ఇళ్ళ నిర్మాణం వేగవంతంగాచేపట్టాలని, సమావేశంలో వచ్చిన సమస్యలపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రికి కలెక్టర్‌నంది విగ్రహాన్ని అందించి సత్కరించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓలు భాగ్యరేఖ, రాఘవేంద్ర, సిపిఓ విజయ్‌కుమార్, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, పిఆర్ ఎస్ఇ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఆర్‌డిఓ పిడి నరసయ్య, డిపిఓ విజయ్‌కుమార్, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, డ్వామా పిడి రామాంజినేయులు, సోషల్ వెల్ఫేర్ శివరంగ ప్రసాద్, బిసి వెల్ఫేర్ డిడి నిర్మలజ్యోతి, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, నియోజకవర్గ తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు, ఆ శాఖ డిఇలు, ఎఇలు, నియోజకవర్గ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నంది విగ్రహాన్ని బహూకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

ప్రభుత్వ పనులను వేగవంతం చేయాలి

- వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, జూలై 14 ప్రభాతవార్త

విజయవాడ సిఎం క్యాంపు కార్యాలయం నుండి శుక్రవారం స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ అవార్డు, వైద్యం, స్త్రీ శిశుసంక్షేమంలో ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఎస్‌డిజి ఇండికేటర్స్, విద్య, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌తో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ నుండి ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నుండి కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా బడి బయట వున్న పిల్లలను వంద శాతం బడిలో చేర్పించే విధంగా అన్ని చర్యలు తీసుకున్నామని దీనికి ప్రత్యేక డ్రైవ్‌ను విద్యాశాఖ అధికారి ద్వారా ఇదివరకే క్షేత్రస్థాయిలో చేపట్టడం జరిగిందన్నారు. నాడు - నేడు పనులకు సంబంధించి నిర్దేశిత సమయంలో పూర్తయ్యే విధంగా ప్రాణాళికా బద్ధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అలాగే జగనన్న విద్యాకానుకకుసంబంధించి2,18,341 మంది విద్యార్థులు నమోదు కాగా అందులో ఇప్పటి వరకు 2,01,785 మంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేయడం జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి కలెక్టర్ తీసుకెళ్లారు. వీడియోకాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పనుల పురోగతిపై సమగ్ర శిక్ష, విద్యాశాఖ, మున్సిపల్, మైనర్ ఇరిగేషన్, ఏపిఇడబ్ల్యుఐడిసి, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్, తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అన్ని అంశాల్లో ముందంజలో వుండే విధంగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు వుంటే తన దృష్టికి తీసుకువస్తే క్షేత్రస్థాయిలో వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వచ్చే వారంలోగా ప్రాధాన్యత భవన నిర్మాణ పనుల్లో పురోగతి కనిపించేలా పనిచేయాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, అంగన్‌వాడి, వైఎస్ఆర్ క్లీనిక్‌లు, తదితర ప్రభుత్వ శాశ్వత భవన నిర్మాణాలపై దృష్టిని సారించి వెంటనే పనులు పూర్తి చేసి ఆయా శాఖలకు అప్పగించాలని పంచాయతీరాజ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నాడు - నేడులో భాగంగా జరుగుతున్న పనులను వేగవంతంగా చేపట్టి ఆగస్టు 31లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయమై మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఒ, ఇంజనీరింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమావేశం నిర్వహించి సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు వేగవంతం జరిగేలా చూడాలన్నారు. నిర్దేశించిన సమయానికి భవనాలు పూర్తి కావాలని, ఆన్‌లైన్‌లో కూడా అప్డేట్ చేయాలన్నారు. భవన నిర్మాణంపై సంబంధిత శాఖ అధికారులు కూడా ఫాలోఅప్ చేయాలన్నారు. నిత్యం సమావేశాలు నిర్వహించి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు సక్రమంగా పనిచేయకపోతే వారిపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడమని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువగా తీసుకెళ్లేందుకు ఆయా శాఖల ద్వారా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఒడిఒపి అవార్డుకు సంబంధించి అనంతపురం జిల్లాకు కాటన్ మరియు జీన్స్ ఫ్యాంట్ ప్రోడక్ట్‌ను కేంద్ర ప్రభుత్వం కేటాయించడం జరిగిందని, అందువల్ల జూలై 31లోపు ఆన్‌లైన్ పోర్టల్‌లో ప్రతిపాదనలు అప్‌లోడ్ చేయాలని చేనేత జౌళిశాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం ద్వారానే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- చంబ్రాబు లక్ష్యానికి అనుగుణంగా పెరుమాళ్ల కార్యక్రమాలు
- నేటి నుండి పామిడి మండలం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి శ్రీకారం
- వాలీ గ్రీన్ గార్మెంట్‌లో మహాశక్తిని నిర్వహించిన పెరుమాళ్ల జీవానందరెడ్డి

భవిష్యత్తుకు గ్యారెంటీ మహాశక్తి యాత్రను జెండా ఊపి ప్రారంభిస్తున్న పెరుమాళ్ళ.

పామిడి, జులై 14 ప్రభాతవార్త

వైసీపీ పాలనలో రాష్ట్రం అందకారంగా మారిందని రాబోవు ఎన్నికల్లో టిడిపికి విజయం చేకూర్చటం ద్వార చంద్రబాబు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి ఆంధ్రప్రదేశ్‌కు పూర్వ వైభవాన్ని తీసుకొస్తారని ఆపార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. టిడిపి కేంద్ర కార్యాలయం నందు అధినేత చంద్రబాబునాయుడు మహాశక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నేపద్యంలో శుక్రవారం రాత్రి మండల పరిదిలోని గజరాంపల్లి వాలీ గ్రీన్ గార్మె ంట్ నందు మహాశక్తి కార్యక్రమాన్ని చేపట్టిన ఆపార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి శనివారం నుండి చేపట్టనున్న భవిష్యత్తుకు గ్యారెంటి బస్సు యాత్రను జెండా ఊపి ప్రారంభిచారు. మహిళల భవిష్ యత్తుకు గ్యారెంటీ ఈ మహాశక్తి కార్యక్రమం అని చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా ఇప్పటికే వాలీ గ్రీన్ గార్మెంట్ నందు వేలాంది మంది యువతులు, మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చామని త్వరలోనే ప్రారంభం కానున్న గార్మెంట్ పరిశ్రమ నందు శిక్షణ పొందిన 1000 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాట్లు తెలిపారు. మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలన్నదే మా అభిమతం అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో రాబోవు ఎన్నికల్లో ప్రజలకు టిడిపి ఇస్తున్న హామీలను వివరించేందుకు చంద్రబాబునాయుడు మహాశక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలియజేశారు. మహాశక్తి ద్వార 18 ఏళ్ళు నిండిన వారికి ఆడబిడ్డ నిధి కింద రూ.1500, తల్లికి వందనం కింద ఇంటిలో విద్యనభ్యశిస్తున్న వారిలో ఒక్కొక్కరికీ రూ.15 వేలు, ధీపం పథకం కింద ప్రతి కుంటుంబానికి ఏడాదికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు టికెట్లు లేని ప్రయాణ సౌకర్యం, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తారని తెలియజేస్తూ యువగళం పేరుతో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తూ ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతిని అందిస్తారని బిసిలకు రక్షణ చట్టాన్ని తీసుకొచ్చి వారికి అన్నివిధాల అండగా నిలుస్తూ పేదలను సంపన్నులను చేస్తూ ఐదేళ్ళలో పేదల ఆధాయాన్ని రెట్టింపు, ఇంటింటికి మంచినీటి పథకం ద్వార ప్రతిఇంటికి ఉచితంగా ట్యాప్ కనెక్షన్ అందజేయాలని నిర్ణయిస్తూ చంద్రబాబునాయుడు అన్నివర్గాల భవిష్యత్తుకు గ్యారెంటీని ఇస్తున్నారని పెరుమాళ్ళ జీవానందరెడ్డి వెల్లడించారు. ఈకార్యక్రమంలో టిడిపి శ్రేణులు, పిజేఆర్ ట్రస్టు సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పోలవారం నిర్వాసిత సమస్యపై ఢిల్లీలో ధర్నా

- వైసీపీ, టిడిపి, జనసేనకి వ్యతిరేకంగా రాజకీయ ప్రచారోద్యమం
- సెప్టెంబర్; అక్టోబర్‌లలో ఉద్యమం
- అక్రమంగా అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను పంచాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీలో పలు నిర్ణయాలు
- మీడియాకు వెల్లడించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.నివాస్‌రావు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.నివాస్‌రావు

అనంతపురం, జులై 14 ప్రభాతవార్త బ్యూరో

పోలవరం నిర్వాసితులకు పరిహారమివ్వాలని కోరుతూ పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహిజంచాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాల్లో నిర్ణయించినట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. అనంతపురంలో మూడు రోజులుగా జరుగుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మూడు రోజులపాటు జరిగిన చర్చల్లో తీసుకున్న నిర్ణయాలను ఆయన ఆఖరి రోజైన శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఇందులో పోలవరం నిర్వాసితుల సమస్యపై చర్చించినట్లు తెలిపారు. నిర్వాసితులకు పరిహారం అందివ్వడానికి అవసరమైన రూ.33 వేలకోట్లను మంజూరు చేయాలని కోరుతూ పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేయాలని నిర్ణయించినట్టు ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆ నిధులను రాబట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వము కేంద్రంపై ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. దీని కోసమై ఇక్కడ కూడా పోరాటం సాగిస్తామని వివరించారు. ఇక మతత్వ బిజెపి, దానికి మద్దతుగా నిలుస్తున్న వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీకలు వ్యతిరేకంగానూ సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ ప్రచారోద్యమాన్ని చేపట్టాలని ఈ కమిటీ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. యుసిసి పేరుతో బిజెపి మతపరమైన విధ్వేశాన్ని రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తుంటే రాష్ట్రంలోనూ పై మూడు ప్రధాన పార్టీలూ మౌనంగా ఉన్నాయని చెప్పారు. ఈ పార్టీల వైఖరులను కూడా ఈ రాజకీయ ప్రచారోద్యమంలో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. ఇక మూడవ అంశంగా అక్రమంగా అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములపై తమ పోరాటం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర మంత్రి వర్గం అసైన్డ్ భూముల విషయంలో చేసిన నిర్ణయం పేదల కంటే పెద్దలకు, అక్రమార్కులకు ఎక్కువ ప్రయోజనం చేకూరే విధంగా ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదారు లక్షల ఎకరాలు భూ స్వాములు, రియల్టర్లు, దురాక్రమణ దారుల వద్ద ఉన్నాయన్నారు. వాటన్నింటి స్వాధీనం చేసుకుని నిజమైన లబ్దిదారులకు అందివ్వాలని డిమాండ్ చేశారు. వాలెంటీర్ల వ్యవస్థను ప్రజా సంక్షమ్రానికి ప్రజలకు చేర్చేదిగా కాకుండా రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూడటమే సరైంది కాదని అన్నారు. సచివాలయాలను పంచాయితీల పరిధిలోకి తీసుకొచ్చి వాటికి అధజకారాలు, విధులివ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అంగన్‌వాడీలు చేపట్టిన ఉద్యమానికి మద్దతు తెలుపుతూ రాష్ట్ర కమిటీ నిర్ణయం చేసినట్లు తెలిపారు. ఆందోళన చేపడుతున్న ఆ సంఘం నాయకులతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. పురందేశ్వరి రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై మాట్లాడాలి.. కొత్తగా బాధ్యతలు చేపట్టిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై మాట్లాడాలని డిమాండ్ చేశారు. విశాఖ, ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు వీటిని రాష్ట్రానికి సాధించకుండా ఒరగబెట్టేది ఏమి ఉంటుందని ఎద్దేవా చేశారు. విభజన హామీలు అమలు చేయాలని కేంద్రానికి ఆ పార్టీ నేతలు అడిగికి నిధులు రాష్ట్రానికి తెప్పించే ప్రయత్నం చేయాలన్నారు. ఇక ఉద్యోగులు ఓపిఎస్ (పాతపెన్షన్) విధానం కావాలని కోరుకుంటే రాష్ట్ర ప్రభుత్వం జిపిఎస్ పేరుతో కొత్తది తీసుకొస్తామంటోందన్నారు. ఈ జిపిఎస్ త్రిశంకు స్వర్గం వంటిదని పేర్కొన్నారు. ఉద్యోగుల డిమాండ్ చేస్తున్న ఒపిఎస్‌కే సిపిఎం మద్దతు తెలుపుతోందన్నారు. దీనికై వారు చేపట్టే ఉద్యమానికి మద్దతు కూడా ఇస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ పాల్గొన్నారు.

హిందూపురంలో భారీ చోరీ

-రూ.34 లక్షల విలువైన బంగారు, వెండి చోరీ

02ATP27_02ATP27.qxd 14-07-2023 PM 10:37 Page 1

తీరని కరెంట్ ,నీటి కష్టాలు

- ఆర్డిఓ కార్యాలయం ముందు సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా

నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ ప్రజలు, సిపిఐ నేతలు

కళ్యాణదుర్గం టౌన్, జులై 14 ప్రభాతవార్త : సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, పట్టణ కార్యదర్శి ఓంకార ఆధ్వర్యంలో జోగిబండ కాలనీ వాసులతో కలిసి ఆర్‌డిఓ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు. గోపాల్, ఓంకార్‌లు మాట్లాడుతూ.. దాదాపు 15 రజులుగా జోగబండ కాలనీవాసులు ఎదుర్కొంటున్న విద్యుత్, రోడ్, నీటి సమస్యలను వెంటనే తీర్చాలని లేని పక్షంలో కాలనీ వాసులతో కలిసి ఇక్కడే కార్యాలయం ముందు నిద్ర చేస్తామని వారు హెచ్చరించారు. తరువాత ఆర్‌డిఓకి ఈ సమస్యలపై మెమోరాండం అందించారు. ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, టౌన్ సిఐ స్పందించి సంబంధిత శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. తక్షణమే విద్యుత్, నీటి, రోడ్డు సమస్యలుపరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులతోపాటు ఏఐఎస్ఎఫ్ విద్యార్థినాయకులు సాయి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నీటి కష్టాలు

ఇతర ప్రాంతాల నుంచి నీటితో రోడ్డును దాటుతున్న విద్యార్థులు

కళ్యాణదుర్గం టౌన్, జులై 14 ప్రభాతవార్త : పట్టణంలోని దొడగట్ట రోడ్డులోని ఎస్.సి. బాలుర వసతి గృహంలో విద్యార్థులు అవస్థలు వర్ణనాతీతం. బకెట్లు తీసుకుని సత్యసాయి ట్యాంక్ వద్ద నీటిని తీసుకురావాల్సిన పరిస్థితి. రోడ్డు దాటే సమయంలో తమ పిల్లలకు ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారని వారివారి తల్లిదండ్రుడు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని హాస్టల్‌లో నీటి సమస్య తీర్చాలని విన్నవించారు.

మృతుని కుటుంబానికి తక్షణ భీమా సాయం

తక్షణ సహాయం కింద నగదును అందిస్తున్న దృశ్యం

శెట్టూరు, జులై 14 ప్రభాతవార్త : మండల పరిధిలోని లక్ష్మంపల్లి గ్రామ పంచాయితీలో బయ ఎర్రిస్వామి, ఇతను శుక్రవారం రోజు చనిపోవడం జరిగింది. ఇతని కుటుంబానికి వైఎస్ఆర్ భీమా తక్షణ సహాయం కింద రూ.10వేల రూపాయలను విఆర్‌ఓ, గ్రామ నాయకులు మృతుని భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓలు, బంశంకర్, రామకృష్ణ, నాయకులు, వడ్డీ ముత్యాలు, సింగరి వన్నూరుస్వామి ఇమామ్ వలి, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల సమస్యలు పరిస్కరించండి

- ఆశా కార్యకర్తల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌభాగ్య

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మడకశిర టౌన్, జులై 14 ప్రభాతవార్త : గడిచిన కొన్ని సంవత్సరాలు ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఆశా కార్యకర్తల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌభాగ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మడకశిర మండల పరిధజలోని గుండుమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్‌కు ఆశాల సమస్యల పరిష్కారంలో చొరవ చూపి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ ంముందుకు తీసుకు వెళ్లాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్‌జిల్లా ప్రధాన కార్దయర్శి సౌభాగ్య, ఆశాలకు పని భారం తగ్గించాలని, వృత్తికి సంబంధం లేని పనులు చేయించకూడదన్నారు. వీటితోపాటు అధికారుల బెదిరింపులు వేదింపులు ఆపాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన సెల్‌ఫోన్ ఫోర్‌జి సిమ్స్‌పై శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్స్ వెంటనే అమలు చేయాలని కోరారు. 10 లక్షలగ్రూపు ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించడంతోపాటు 26వేల రూపాయలు వేతనం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సమస్యలపై శ్రీసత్యసాయి జిల్లా కేంద్రంలో ఈ నెల 18న డిఎంహెచ్ఓ ఆఫీస్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా జిల్లా కమిటీ సభ్యులు జ్ఞానమ్మ, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయండి

గుంతకల్లు టౌన్, జూలై 14 ప్రభాతవార్త

కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

ఈ నెల 29,30తేదీల్లో గుంతకల్లులో నిర్వహించనున్న ఐఎఫ్‌టియు రాష్ట్ర రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నురేష్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడి ప్రభుత్వం పెట్టుబడిదారులు, కార్పోరేట్ కంపెనీలకు, బహుళజాతి కంపెనీలకు వంతపాడుతూ దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు. అందకుముందు శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, ఐఎఫ్‌టియు గుంతకల్లు డివిజన్ కార్యదర్శి చిన్నా, పిడిఎస్‌యు నియోజకవర్గం కార్యదర్శి రంగస్వామి, ఐఎఫ్‌టియు కమిటీ సభ్యులు రామాంజినేయులు, సత్తార్, గోపి, బాష, షెక్షావలి, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు

సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

తాడిమర్రి, జులై 14 ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పలు చర్యల వల్ల ప్రజల వద్దకే అధికారులు వచ్చి పనులు చేస్తున్నారని తాడిమర్రి ఎంపిడిఓ విజయలక్ష్మి అన్నారు. జగన్న సురక్ష పథకంలో భాగంగా శుక్రవారం మండలపరిధిలోని చిన్నచెగుళ్ల గ్రామంలోకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ.. విద్యార్థులకు, రైతులకు ఇతరాత్త ప్రజలకు అవసరమయ్యే సర్టిఫికెట్లను ఉచితంగా అందజేయడం హర్షనీయమని ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని తద్వారా రాబోయే నాలుగు సంవత్సరాల్లో ఈసర్టిఫికెట్లను ఉపయోగించుకోవచ్చున్నారు. చిత్రావతి రిజర్వాయర్ నిర్మాణం వల్ల ఈ గ్రామం ముందుకు రావడం జరిగిందని, పరిహారం అందని కుటుంబాలకు ఈసర్టిఫికెట్లు ఉపయోగపడుతాయని ఆమె తెలిపారు. తహశీల్దారు నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆరోజు తప్పనిసరిగా తమ సమస్యనుచెప్పుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చితంబర రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఈఓఆర్డి కామాక్షి, ఏపిఓ సంజీవరెడ్డి, వ్యవసాయ అధికారి రమాదేవి, ఏఇపిఆర్ రవికుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, ఉపాధిహామీ సిబ్బంది, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి మోడీ తాతయ్య.. బిస్కెట్లకు, చాక్లెట్లకు జిఎస్‌టి మినహాయించండి చిన్న పిల్లల వేడ్కోలు

తాడిమర్రి, జులై 14 ప్రభాతవార్త



బిస్కెట్లు, చాక్లెట్లపై 18 శాతం జిఎస్‌టి ఉన్న దృశ్యం

కేంద్ర ప్రభుత్వం చాక్లెట్లు, బిస్కెట్లపై 18 శాతం ట్యాక్స్ విధించడంతో వాటి ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, వినియోగ దారులు ఆరోపిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న పిల్లలు, పేషంట్లు తినే చాక్లెట్లు, బిస్కెట్లు తదితర వాటిపై 18 శాతం జిఎస్‌టిని తొలగిస్తే కొనుగోలు ధర తగ్గి ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. ముఖ్యంగా చిన్నారులు తినే చాక్లెట్లు, బిస్కెట్ల కోసం ఎక్కువగా కొనుగోలు చేస్తారని, వీటి ధరల వల్ల వాటిని కొనలేక పోతున్నామని బిజెపి ప్రభుత్వం చిన్నపిల్లలు తినే వాటిపై 18 శాతం ట్యాక్స్ వేయడం సరికాదని మేధావులు అభిప్రాయ పడుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారాం చొరవ తీసుకుని ఈ తినుబండారాలపై జిఎస్‌టి మినహాయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉపాధిహామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపిడిఓ రామారావు

గుడిబండ, జులై 14 ప్రభాతవార్త

కూలీలతో మాట్లాడుతున్న ఎంపిడిఓ రామారావు

గుడిబండ మండల పరిధిలోని చిగతుర్పి, కెఎన్ పల్లి, కరికెర గ్రామాలలో జరిగే ఉపాధిహామీ పథకాన్ని ఎంపిడిఓ రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధిహామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా సామాజికంగా అభివృ ద్ధి చెందాలని సూచించారు. అలాగే జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వందరోజులు పనికల్పించాలని ఉపాధిహామీ సిబ్బందికితెలిపారు. ఈకార్యక్ర మంలో టెక్నికల్ అసిస్టెంట్ మారేగౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్లు మంజునాథ్, హనుమంతరాయుడు, తిప్పేస్వామి తదితర కూలీలు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, జులై 14 ప్రభాతవార్త : చిన్నంపల్లి ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళ్లినటు వంటి ధనుంజయ, చిత్తయ్య, యశోధలను వారి పాఠశాల సిబ్బంది సిద్దార్థ, రాధా, స్వర్ణలతల ఆధ్వర్యంలోవీడ్కోలు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పిటిఎఫ్ సీనియర్ నాయకులు ఎర్రిస్వామి, ఈరన్న, కృష్ణ, శివానంద, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచు, సచివాలయ సిబ్బంది అంగన్‌వాడీ సిబ్బంది గ్రామ ప్రజలు హాజరై వారి సేవలను కొనియాడారు.

మహాశక్తి కార్యక్రమ ప్రారంభోత్సవానికి హాజరైన తెలుగు మహిళలు

మహాశక్తి కార్యక్రమంలో తెలుగు మహిళలు

కళ్యాణదుర్గం టౌన్, జులై 14 ప్రభాతవార్త : భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలోభాగంగా మహాశక్తి కార్యక్రమాన్ని అమరావతిలో శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు ఆధ్వర్యంలో మహిళలు పాల్గొన్నారు. తల్లికి వందనం, ఆడబిడ్డనిధి, ఉచిత బస్సు ప్రయాణం, దీపం పేరుతో ఈ మహాశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నారు. ఈ సందర్భంగా అమరావతిలో మహిళలు మాట్లాడుతూ.. మహిళా అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసే చంద్రబాబునాయుడును రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎంగా చేయడమే మనందరి ధ్యేయమని మహిళలు పిలుపునిచ్చారు.

మెనూ ప్రకారం భోజనం పెట్టడంలేదని విద్యార్థుల ఆందోళన..!

-విద్యార్థులకు బాసటగా నిలచిన ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు

ఉరవకొండ, జూలై 14 ప్రభాతవార్త : హాస్టల్‌లో ప్రతిరోజూ మెనూ ప్రకారం భోజనం పెట్టడంలేదని నాణ్యత, రుచిలేని భోజనం తినలేకపోతున్నామంటూ పట్టణంలోని ఆర్టీసీ డిపో ముందుగల ఎస్సీ కళాశాల బాలుర హాస్టల్ విద్యార్థులు నిరసనకు దిగారు. రాత్రి భోజనం తినడానికి వెళ్లగా రోజూ తరహాలోనే మెనూకు భిన్నంగా భోజనం వండి ఉండటంతో వంటమనుషులను ప్రశ్నించిన విద్యార్థులు హాస్టల్ నుంచి బయటకువచ్చి ఆందోళనకు దిగారు. విషయం తెలియగానే అక్కడికి చేరుకున్న హాస్టల్ వార్డెన్ ఓబులయ్య విద్యార్థులతో మాట్లాడి విషయాన్ని ఎవరికీ చెప్పవద్దంటూ వారిని నచ్చజెప్పారు. దీంతో విద్యార్థులు ఆందోళన విరమించగా దాదాపు 25 మంది విద్యార్థుల్లో సగం మంది మాత్రమే తప్పనిసరి పరిస్థితుల్లో భోంచేశారు. కాగా అక్కడికి చేరుకొని విద్యార్థులకు బాసటగా నిలిచిన ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు చిరంజీవి, సింహాద్రి మాట్లాడుతూ ఎస్సీ కళాశాల హాస్టల్‌లో ఏ ఒక్కరోజూ కూడా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వండి పెట్టడంలేదని నాశిరకమైన భోజనం తినలేక విద్యార్థులు అనేకమంది పస్తులుంటున్నారని వాపోయారు. జిల్లా ఉన్నతాధికారులు హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకొని మెనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

శుద్ధ నీటి ప్లాంట్ ఆగడంతో.. విద్యార్థులకు నీటి కష్టాలు

బొమ్మనహాళ్, జులై 14 ప్రభాతవార్త

నిరుపయోగంగా ఉన్న శుద్ధనీటి ట్యాంకు

మండల పరిధిలోని చంద్రగిరి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నాడునేడు కింద ప్రభుత్వం శుద్ధనీటి ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ప్లాంట్ గత మూడు మాసాల నుంచి పనిచేయడం లేదని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. శుద్ధనీటి ప్లాంట్‌కు గ్యారెంటీ ఉన్న కంపెనీ వారికి సమాచారం అందించినా రాలేదని వారు తెలిపారు. పాఠశాలలో 300 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం అనంతరం ప్లేట్లు చేతపట్టుకుని చేతి పంపుల వద్దకు, ఇతర కొళాయిల వద్దకు వెళ్తున్నారని స్తానికులు చెబుతున్నారు. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఉపయోగం లేకపోవడం వల్ల ప్రభుత్వ నిధులు వృథా అయ్యాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

పాఠశాల గేటు వద్ద నిల్వ ఉన్న మురికి నీరు

ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలు బాగు చేయాలని ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో అధికారులు నీరు కారుస్తున్నారని అన్ని ప్రభుత్వ పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారస్తున్నారని అంటున్నారు. పాఠశాల సమీపంలో పెంటకుప్పలు, మురికినీరు, గ్రామంలోని వర్షపు నీరంతా పాఠశాలల్లోకి చేరుతున్నాయని, దోమల బెడద పెరిగి విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని విద్యార్థులు ఆవేదనకు గురవుతున్నారు. సచివాలయ సిబ్బంది చర్యులు సుకుని మురికి నీరు పెంటకుప్పలు, తొగించాలని విద్యార్థులు కోరారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, జులై 14 ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శుక్రవారం, కనుముక్కల వైద్య ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో ఓబులంపల్లి గ్రామంలో డెంగ్యూ నివారణ మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జైరామ్‌నాయక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రం,ర్యాలీ నిర్వహించారు. సమ్మర్ధవంతమైన సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూనినివారిద్దాం అన్న నినాదాలతో ర్యాలీ సాగింది. అనంతరం మలేరియా అధికారి జయరాం నాయక్ మాట్లాడుతూ.. గ్రామాలలో సీజనల్ వ్యాధులైన మలేరియా డెంగ్యూ వంటి వ్యాధుల భారినపడి ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నట్లు కేసులు నమోదవుతున్నాయన్నారు. కావునప్రజలు మలేరియా డెంగ్యూ వ్యాధి పట్ల తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సీజన్‌లో ప్రజలు దోమకాటుకు గురికాకుండా విధిగా దోతెరలు వాడాలని ఆరు బయట నిద్రించకుండా ఇళ్లలోనే పడుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యాధులకు దూరంగా ఉండాలన్నారు. అవగాహన కార్యక్రమంలో ఏఎన్ఎం సుభాషిని హెచ్ఎ శ్రీనివాసులు సంధ్యారాని తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దృష్టికి రీలర్ల సమస్యలు

-వైసిపి నేత వేణురెడ్డి హామీ

వేణురెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

హిందూపురం, జూలై 14 ప్రభాత వార్త : హిందూపురం పట్టు రీలర్ల సంఘం ప్రతినిధులు శుక్రవారం వైసిపి నాయకులు వేణురెడ్డిని కలిసి సన్మానం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో రీలర్లు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ఏకరువు పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రోత్సాహకరంగా రావాల్సిన 3.50 కోట్ల బకాయిలు ఇప్పించేందుకు కృషి చేయాలని వారు వేణురెడ్డికి విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన స్పందిస్తూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడిడ దృష్టికి సమస్య తీసుకెళతామని హామి ఇచ్చారు. అంతేకాకుండా త్వరలో స్వయంగా మంత్రిని కలిసి సమస్య వివరించేలా ఏర్పాటు చేస్తామని కూడా పేర్కొన్నారు.

ధర్మవరం కో ఆపరేటివ్‌లో ఓ అధికారి తనపై కక్ష సాధింపు

- కనగానపల్లి సొసైటీ సీఈఓ జి.మహేష్ ఆరోపణ

కనగానపల్లి, జులై 14 ప్రభాతవార్త : ధర్మవరం కో ఆపరేటివ్‌లో ఓ అధికారి, ఎడిసిసి బ్యాంకు సిబ్బంది తనపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని కనగానపల్లి సొసైటీ సీఈఓ జి.మహేష్ అన్నారు. మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో శుక్రవారం సీఈఓ మహేష్ మాట్లాడుతూ.. రామగిరి మండలం కలికివాండ్లపల్లికి చెందిన రైతు గోవిందప్ప సొసైటీలో ఎల్టిలోన్‌కు సంబంధించి 3:90 లక్షలు మొత్తం ఓటిఎస్ కింద అప్పు మొత్తం వసూలు చేయడంలో భాగంగా రైతు గోవిందప్ప నుంచి మా సంఘంలో రసీదు పుస్తకాలు గతారు నెలల నుంచి అందుబాటులో లేకపోవడంతో తెల్ల కాగితంలో 3:90 లక్షలు తాను సంతకంతోపాటు సీలు వేసి రైతుకు రసీదు ఇవ్వడం జరిగిందని అలాగే చెన్నేకొత్తపల్లి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో బాండ్ రిలీజ్ చేసి రైతుకు అందించామని ఇందులో రైతు నుంచి ఒక్క రూపాయి కూడా అక్రమ వసూలు చేయలేదని పై మొత్తం ధర్మవరం ఏడిసిసి బ్యాంకులో జమ చేయడం జరిగిందని, కానీ దీనిపై అనవసరంగా ధర్మవరం కో ఆపరేటివ్‌లో ఓ అధికారి, ఆయన బందువు ప్రకాష్‌రెడ్డి అనే వ్యక్తికి సొసైటీ సీఈఓ పోస్టు దక్కలేదని ఉద్దేశంతో తనపై అవినీతి చేశాడంతూ పనికట్టుకొని పత్రికల్లో రాయిస్తున్నారని జిల్లా సొసైటీ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు సీఈఓ జి.మహేష్ తెలిపారు.

శాకాంబరి అలంకారంలో శ్రీకన్యకాపరమేశ్వరిదేవి

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

హిందూపురం టౌన్, జూలై 14 ప్రభాతవార్త

పట్టణంలోని లేపాక్షి రోడ్డులో వెలసిన శ్రీఅష్టలక్ష్మీ ఆలయంలో శుక్రవారం శ్రీకన్యకాపరమేశ్వరిదేవి శాకాంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పండ్లతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

ప్రజల వద్దకే పాలన

-వైకాపా ఇన్‌చార్జ్ దీపికావేణు

కార్యక్రమంలో మాట్లాడుతున్న దీపికావేణు

హిందూపురం టౌన్, జూలై 14 ప్రభాతవార్త

ప్రజల వద్దకే పాలన అందించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ తీసుకొచ్చారని హిందూపురం నియోజకవర్గం వైకాపా ఇన్‌చార్జ్ దీపికావేణు అన్నారు. పట్టణంలోని కోట ప్రాంతంలోని సచివాలయం 17,19,23,28 వార్డులకు సంబంధించి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దీపికావేణు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి పని కావాల్సిన వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజల ఇంటి వద్దకే వచ్చి పథకాలు, ప్రభుత్వానికి సంబంధించిన పనులు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వున్నా వాలంటీర్, గృహసారథులకు తెలియచేస్తే రోజుల వ్యవధిలో సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రభుత్వ సేవలు అందుకోవచ్చన్నారు. అనంతరం వివిధ ధృవీకరణపత్రాలను లబ్దిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్, తహశీల్దార్ హసీనాసుల్తానా, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, వైకాపా రాష్ట్ర కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్ నాగరాజు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

విద్యార్థులకు పుస్తకాలు అందచేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, జూలై 14 ప్రభాతవార్త

వారధి చారిటబుల్ సేవా ట్రస్ట్ ఆధ్వర్ యంలో శుక్రవారం పట్టణంలోని చిన్మయ పాఠశాలలో విద్యార్థులకు 25 వేల రూపాయల విలువైన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో మున్ముందు ప్రతిభ గల పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ట్రస్ట్ సభ్యులు రాము, చరణ్, శ్రీకాంత్, మంజునాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

బండికి రేడియం స్టిక్కర్ అతికిస్తున్న ఎస్ఐ

చిలమత్తూరు, జూలై 14 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఎస్ఐ శ్రీనివాసులు వాహనాలకు రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా తెల్లవారుజామున ఎద్దులబండ్ల ద్వారా ఇసుకను తరలిస్తుంటారు. వాటికి ఎలాంటి టార్చ్ బల్బులు లేకపోవడం కారణంగా ప్రమాదం జరగడానికి ఎక్కువ అవకాశాలు వుంటాయని ఇది గమనించిన ఎస్ఐ శ్రీనివాసులు ఎద్దులబండ్లకు రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేశారు. ప్రమాదాల నివారించేందుకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కంపోస్ట్‌యార్డు తరలించి విద్యార్థులను కాపాడండి

హిందూపురం, జూలై 14 ప్రభాతవార్త

పట్టణంలోని 32వవార్డు పరిధిలో మోతుకపల్లి రోడ్డుకు సమీపంలో చాలా ఏళ్లుగా మున్సిపాలిటీ నిర్వహిస్తున్న కంపోస్టుయార్డును గుడ్డంపల్లి ప్రాంతం వద్దకు తరలించేందుకు వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని ఒపిడిఆర్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రముఖ చిన్న పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ వెంకటరమణ, కార్మిక సంఘం నాయకులు రవికుమార్, తదితరులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు 32వ వార్డు పరిధిలోని మున్సిపల్ పాఠశాలకు వెళ్లి పరిశీలించారు. చెత్తను కాల్చివేసేందుకు కొందరు నిప్పుపెట్టడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు, దుర్వాసన వస్తున్న విషయాన్ని స్వయంగా చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు ఈ చోటకు వచ్చి కొద్దిసేపు వుంటే పరిస్థితి ఏంటో వారికి అర్థమవుతుందని చురకలు అంటించారు. ఇప్పటికైనా మానవత్వంతో తమ బాధ్యతలు గుర్తించి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

స్కూల్ సమీపంలో భారీగా చెత్త దిబ్బలు

వార్డెన్ రాజేశ్వరిని పాత స్థానంలో కొనసాగించండి

సోషల్ వేల్ఫేర్ అధికారులకు హైకోర్టు ఆదేశం - ఈసారైనా తనకు న్యాయం చేయాలని జేడీకి బాధితురాలు వినతి

అనంతపురం న్యూటౌన్, జూలై 14 ప్రభాతవార్త

ఆ వార్డెన్ బదిలీ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని, ఆ వార్డెన్ కౌన్సిలింగ్‌లో రిటెన్షన్‌కు ఆప్షన్ ఇచ్చిన హాస్టల్లోనే కొనసాగించాలని ఈనెల 11న హైకోర్టు తీర్పును ఇస్తూ సోషల్ వేల్ఫేర్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి అనంతపురం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్స్ వార్డెన్లకు గత ఎడాది జూన్ ఆఖర్‌లో సిపివో ఆఫీసు లో కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు నిర్వహించారు. సీనియార్టీ జాబితాలో మూ డు స్థానంలో ఉన్న వార్డెన్ ఆర్.రాజేశ్వరి రిటెన్షన్ (అనంతపురం ఎస్సీ గర్ల్స్ ప్రీ మెట్రిక్ హాస్టల్ నెం2లో కొనసాగేందుకు)కు ఆప్షన్ ఇచ్చింది. అప్పుడు అధికారులకు ఏపిజితఏ లెటర్ కూడా ఇచ్చింది. అందుకు అప్పటి డీడీ ఓకే అని చెప్పి సంతకం కూడా చేయించుకున్నారు. కానీ ఆ వార్డెన్‌ను ఉరవకొం డకు బదిలీ చేస్తూ...ఆ వార్డెన్ కోరుకున్న హాస్టల్‌కు సీనియార్టీ జాబితాలో 31వ స్థానం లో ఉన్న కె.అనితను బదిలీ చేశారు. ఈమె ధర్మవరం నుంచి అనంత పురం కు బదిలీ అయ్యారు. కలెక్టర్ పేరుతో జారీ అయిన బదిలీ ఉత్తర్వులను చూసి బాధితురాలు వార్డెన్ ఆర్.రాజేశ్వరి చూసి తనకు అన్యా యం జరిగిం దని గమనించి తనకు న్యాయం చేయాలని అప్పట్లోనే పలు మార్లు అప్పటి జిల్లా కలెక్టర్‌ను కలవడం జరిగింది. అయినా కూడా న్యాయం జరగకపో వడంతో ఆ వార్డెన్ హైకోర్టును ఆశ్రయించింది. ఆ వార్డెన్ బదిలీని రద్దు చేసి రిటెన్షన్‌కు ఆప్షన్ ఇచ్చిన హాస్టల్లోనే కొనసాగించాలని ఆ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ సెప్టెంబర్‌లో కోర్టు తీర్పును ఇస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అప్పుడు ఆ ఉత్తర్వులను నిలుపుదల చేయాలని ధర్మవరం నుంచి అనంతపుర ంకు బదిలీపై వచ్చిన వార్డెన్‌తోనే అప్పటి డీడీ కోర్టులో పిటీషన్ వేయించినట్లు ఆ శాఖలో ప్రచారం జరుగుతోంది. కొన్ని రోజుల తర్వాత ఆ ఉత్తర్వులను కోర్టు తాత్కాలికంగా నిలుపుదల చేసింది. ఆర్వాత కూడా బాధితురాలు కోర్టులో మరొక పిటిషన్ చేసింది. కోర్టు ఆ పిటిషన్ ను క్షుణంగా పరిశీలించి బాధితు రాలు బదిలీని రద్దు చేసి రిటెన్షన్‌కు ఆప్షన్ ఇచ్చిన హాస్టల్ (అనంతపురం ఎస్సీ గర్ల్స్ ప్రీ మెట్రిక్ హాస్టల్)లోనే కొనసాగించాలని ఈనెల 11న హైకోర్టు తీర్పును ఇస్తూ ఆ శాఖ ఉన్న తాధికారులకు ఆదేశాలతో కూడిన ఉత్తర్వులను జారీ చేసింది. ఇక నాకు ఆరు నెలలు మాత్ర మే సర్వీసు ఉందని హైకోర్టు ఉత్తర్వులను అమలు చేసి కనీసం ఈసారైనా తనకు న్యాయం చేయాలని బాధిత వార్డెన్ ఆర్.రాజేశ్వరి శుక్రవారం సోషల్ వేల్ఫేర్ జేడీ మదుసు ధన్‌రావును కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. అయితే ఈ సారైనా బాధితురా లకు న్యాయం జరుగుతుందా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

హైకోర్టు ఉత్తర్వులు

కోర్టు ఆదేశాలు వచ్చాయి : సోషల్ వేల్ఫేర్ జేడీ మదుసూధన్‌రావు

వార్డెన్ రాజేశ్వరి బదిలీని రద్దు చేసి బదిలీల్లో రిటెన్షన్‌కు ఆప్షన్ ఇచ్చిన హాస్టల్లోనే కొనసాగించాలని తాజాగా హైకోర్టు నుంచి తమకు ఆదేశాలు వచ్చాయి. ఆ బదిలీలు నా హాయంలో జరగలేదు. ఆ బదిలీలు ఏ విధంగా జరిగాయన్నది రికార్డులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటాం.

మాది పేదల ప్రభుత్వం

- వైసీపీ సీనియర్ నాయకులు గురుగుంట్ల అంజన్‌రెడ్డి

శింగనమల,జులై 14 ప్రభాతవార్త

రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని వైసీపీ సీనియర్ నాయకులు గురుగుంట్ల అంజన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన వారికి దృవీకరణ పత్రాలు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజలకు వివిధ సేవలకు సంబంధించి దృవీకరణపత్రాలను వారి ఇంటి వద్దకే వెళ్లి విచారించి ఉచితంగా అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వాలెంటీర్లు మనోభావాలు దెబ్బతినేలా కొందరు వా ్యఖ్యానించారని అటువంటి వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలన్నారు. సచివాలయ వ్యవస్థ కొనసాగితే జగన్‌కు మరింత ఆదరణ పెరిగి తమకు మనుగడ ఉండదని ప్రతిపక్షాలు భయపడుతున్నాయన్నారు. వాలెంటీర్లు 60 శాతానికిపైగా మహిళలు ఉన్నారని, వారంతా ప్రభుత్వంలో భాగస్వాములే అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎన్‌వి.నారాయణ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రవికుమార్‌నాయక్, జెసిఎస్ కన్వీనర్ వెంకటరమణ, గురుగుంట్ల సర్పంచు వెంకట రాముడు, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఈఓఆర్డి మురళీ కృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు దృవీకరణ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

అర్హులైన వారు అంగన్‌వాడీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి - సిడిపిఓ ఉమాశంకరమ్మ

శింగనమల, జులై 14 ప్రభాతవార్త

శింగనమల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అర్హులైన వారు అంగన్‌వాడీ ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ ఉమాశంకరమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ శింగనమల ప్రాజెక్టు పరిధిలో శింగనమల మండలం రఘునాథపురం గ్రామం అంగన్‌వాడీ వర్కర్ హెచ్‌హెచ్ (లాస్ట్ మోటర్ డిజెబులిటీ), శింగనమల మండలం రఘునాథపురం (అంగన్‌వాడీ హెల్పర్) బిసిబి, గార్లదిన్నె-1 అంగన్‌వాడీ హెల్పర్ ఓసిలు ఖాళీగా ఉన్నాయని దరఖాస్తు చేసుకునే వారు 10వ తరగతి పాసై ఉండాలని, వయస్సు 21 నుంచి 35 సంవత్సరాలు లోపు ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 21 సంవత్సరాలునిండని వారు లేని యెడల 18 సంవత్సరాలు నిండిన వారు కూడా అర్హులే అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల వేతనం 11,500, మినీ అంగన్‌వాడీ కార్యకర్త 7వే లు, సహాయకురాలు 7వేలు, వేతనం చెల్లించడం జరుగుతుందని, దరఖా స్తులు సేకరించుటకు చివరి తేది 19/07/2023 అని తర్వాత వచ్చిన దరఖా స్తులను స్వీకరించబడవన్నారు. మరిన్ని వివరాలకు మండల కేంద్రంలోని సిడిపిఓ కార్యాలయంలో సంప్రదించి వివరాలు తెలుసుకోవాలన్నారు.

ఉమా శంకరమ్మ

సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష లక్ష్యం - గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర

పామిడి, జులై 14 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామ, వార్డు సచివాలయాల పరిదిలో నెల రోజులపాటు ప్రతి ఇంటిని సందర్శించి అక్కడి సమస్యలకు పరిష్కారం చూపించటం కోసం ప్రభుత్వం చేపట్టిన జగనన్న 'సురక్ష' లక్ష్యమని గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర పేర్కొన్నారు. మండల పరిదిలోని ఖాదర్‌పేట గ్రామంలో శుక్రవారం సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న 'సురక్ష' కార్యక్రమాన్ని అనుంపల్లి, ఖాదర్‌పేట, దిబ్బసానిపల్లి సర్పంచులు నారాయణ స్వామి, నాగేంద్ర మ్మ, సుశీలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం జగనన్న 'సురక్ష'ను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అధికారులంతా సమన్వయంతో వ్యవహరిస్తూ ప్ర తి ఇంటిని సందర్శించి సమస్యలను తెలుసుకుంటూ వాటికి పరిష్కారం చూపాలని పిలుపునిచ్చారు. జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధు సూదన్ రెండ్డి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతూనే అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. జగనన్న సురక్ష ద్వార ప్రతి ఇంటికెళ్ళి లబ్దిని చేకూర్చి జనన, మరణ, కుల, ఆధాయ, సిసిఆర్‌సి కార్డులు, రేషన్ కార్డులు వంటి 11 రకాల సర్వీసులను ఎలాంటి ఫీజు లేకుండానే ఉచితంగా అందిస్తుండటం గర్వించ దగ్గ విషయం అన్నారు. అనంతరం మహిళలకు మంజూరైన పథకాలకు సంబందించిన దృవీకరణ పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకర్, సిఐ రాజశేఖర్‌రెడ్డి, ఈఓఆర్‌డి శశికళ, పంచాయతీ కార్యదర్శి షేక్షావలి, వైసీపీ నాయకులు బైపిరెడ్డి, నీలూరు హరినాథ్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, లక్ష్మన్న, ఓబుళప్ప, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొనా ్నరు.

పథకాల దృవీకరణ పత్రాలను అందజేస్తున్న దృశ్యం.

ఏసిఏ సీనియర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్

- ఏడిసిఏ సెక్రటరీ కె.మధు ఆచారి

అనంతపురం,క్లాక్‌టవర్ జూలై 14, ప్రభాతవార్త: అనంతపురంలోని ఆర్డీటీ మైదానంలో ఏసీఏ సౌత్ జోన్ సీనాయర్ మల్టీ డే ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్న మెంట్ మ్యాచ్ నెంబర్ 8: అనంతపురం మరియు కర్నూలు. టాస్ గెలచి అనంతరం బ్యాటింగ్ 1,2వ రోజు 133 ఓవర్లలో 697 పరుగులు 7 వికెట్ల వద్ద డిక్లేర్ చేసింది.బ్యాట్స్‌మెన్ డి.బి.ప్రశాంత్ కుమార్ 156 పరుగుల, పి.గినాథ్‌రెడ్డి 152 పరుగులు, బి.యోగా నంద 128 పరు గులు, జి.సంతోష్‌కుమార్ 80 పరుగుల, టి.మహేందర్‌రెడ్డి 75పరు గులు చేశారు. బౌలర్లు ఎం.మొయినుద్దీన్ 3 వికెట్లు తీశాడు.రెండవ రోజు కర్నూలు జట్టు 45 ఓవర్లలో 157 పరుగులు 4 వికెట్లు కోల్పోయింది.పి. అశోక్ కుమార్‌రెడ్డి 70 పరుగులు నాటౌట్‌గా ఉన్నారు. కర్నూలు 540 పరుగుల వెనకంజలో ఉంది. మ్యాచ్ నెంబర్ 7: నెల్లూరు మరియు చిత్తూరు మధ్య బి గ్రౌండ్‌లో మ్యాచ్ జరిగింది.చిత్తూరు 97 ఓవర్లలో 4 వికెట్ నష్ట పోయి 362 పరుగులు చేశారు. బ్యాట్స్‌మెన్ -కె.రేవంత్‌రెడ్డి 163 పరుగులు, సుబ్రహ్మణ్యం 81 పరుగులు చేశారు.చిత్తూరు వి.శ్రీకాంత్ నాయుడు 2 వికెట్లు తీశాడు.

కె.రేవంత్ రెడ్డి, పి.గిరినాథ్‌రెడ్డి

నారా చంద్రబాబునాయుడు వద్దకు చేరిన శింగనమల పంచాయితీ

టీడీపీ ముఖ్య నేతలంతా విజయవాడలో..

- ఇకనైనా ఉత్కంఠకు తెర దించేనా చంద్రబాబు

శింగనమల, జులై 14 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గ పంచాయితీ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు వద్దకు చేరింది. నియోజకవర్గ ంలోని మాజీ జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, పార్టీ మండలకన్వీ నర్లు ద్విసభ్య కమిటీ సభ్యులు, ఇతర ముఖ్య నేతలతో శుక్రవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో నారా చంద్రబాబు నాయుడు సమీ క్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వీరితో విడివిడి గా, అందరినీ కలిపి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది. నియోజ కవర్గ వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు ఇకనైనా ఇన్‌చార్జ్ సమస్యకు నారా చంద్ర బాబునాయుడు తెరదించాలని, ఎన్నికలకు కేవలం 8 నెలలు మాత్రమే సమయం ఉన్నందున అభ్యర్థి ప్రచారంచేసుకునేందుకు ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రస్తుతం అభ్యర్థి ప్రతిపాదిస్తే సమ యం సరిపోతుందని భావిస్తున్నారు. శింగనమల నియోజకవర్గంలో టీడీ పీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు దాదాపు 6 మంది ఆశావాదులు ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు కచ్చితంగా అభ్యర్థిని ప్రకటించే అవకాశం అతి తొందరలో ఉందని నియోజకవర్గంలో నెలకొన్న ఇన్‌చార్జ్ సమస్యను పరిష్కరి ంచేందుకు కృషి చేయాలని కోరుతున్నారు.



నారా చంద్ర బాబునాయుడు

జిప్సంను సబ్సిడీ కింద మంజూరు చేయాలి .... రైతులు,

జిల్లా స్థాయి సమావేశంలో వీటి గురించి అధికారుల దృష్టికి తీసుకపోతా, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆలమూరు సుబ్బారెడ్డి

అనంతపురం రూరల్, జూలై 14 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని ఆర్‌బికే కేంద్రాలల్లో రైతులకు జిప్సుంను సబ్సిడీ కింద మంజూరు చేసి అందించాలని రైతులు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆలమూరు సుబ్బారెడ్డి,మండల వ్యవసాయ అధికారిణీ శశికళను కోరగా వీటీపైన జిల్లా స్థాయి సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకపోతానని రైతులకు తెలిపారు.శుక్రవారం కృషి భవనంలో అనంత రూరల్ మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంను ఏఓ శశి కళ నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ కింద జిప్సుంను మంజూరు చేయించి అదే విధంగా ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు, డ్రిప్ పరికరాలుఅందజేయాలి.ఆర్‌బికేల్లో రసాయనిక పురుగు మందులు, నీటీలో కరిగే ఎరువులు అందించాలని రైతులు కోరడంతో తప్పకుండా మీ సమస్యలను పై అధికారులకు తెలియజేసి రైతులకు కావాలసిన వాటీని అందజేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఆర్‌బికేల్లో సిసిఆర్,సి, కార్డ్స్, మట్టీనమూనాల సేకరణ, పియం కిసాన్,ఈకేవైసి, రసాయనిక ఎరువులు, వేరుశనగ విత్తనాలు పంపీణీ చేయడం జరిగిందని ఏఓ శశికళ రైతులకు తెలియజేశారు.ఇంక ఎవరైనా పి.యం కిసాన్,ఈకేవైసి చేయించని వారు ఉంటే తప్పకుండా ఆర్‌బికేలకు వెళ్లి చేయించుకోవాలన్నారు. కిసాన్ డ్రోన్ల కోసం ఆసక్తి గల రైతులు ఇంటర్మీడియట్ పాస్ అయిఉండి, పాస్పోర్ట్ కలిగి ఉన్న వారికి 12 రోజులు శిక్షణ కార్యక్రమం చేపట్టాడడం జరుగుతుందని కావున వీటీపైన ఆసక్తి కలిగిన రైతులు కార్యాలయంలో సంప్రదించలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు అలేఖ్య,మురళి కృష్ణ, ప్రసాద్, సలహా మండలి సభ్యులు పరమేష్ నాయక్, చిన్నవెంకటప్ప,రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆలమూరు సుబ్బారెడ్డి

నూతనంగా టవర్‌క్లాక్ వద్ద నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జికి మహాత్మాజ్యోతిరావు పూలే పేరు పెట్టాలి

అనంతపురం, జులై 14 ప్రభాతవార్త

నూతనంగా టవర్‌క్లాక్ వద్ద నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జికి మహాత్మాజ్యోతిరావు పూలే పేరు పెట్టాలని బిసి ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బిసి ఉద్యోగ సంఘాలు, కుల సం ఘాలు స్థానిక పార్లమెంట్ సభ్యులు తలారిరం గయ్య ద్వారా నగర మేయర్ వసీంకి వినఎత్రం ఇవ్వడం జరిగిందితీ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ.. బలహీన వర్గాలకు ఆరాధ్య దైన పూలే పేరు పెట్టడం సమాజానికి ఆయన చేసిన సేవలు భావితరాలకు మార్గనిర్దేశం చేస్తుందని వివరించారు. బిసి ఉద్యోగసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టా శ్రీధర్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదట పూలే విగ్ర హాన్ని అనంతపురంలో ఆవిష్కరించిన ఘనత బిసి ఉద్యోగ సం ఘానికి దక్కుతుందన్నారు. అదే విధంగా మేయర్ కూడా ఫ్లైఓవర్‌కు పూలే పేరు పెట్టి నగరానికి ఆదర్శప్రాయం కావాలని ఎస్సీ, ఎస్టీ, బిసి సంఘాలు కోరాయి. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇజి నాగ భూషణం, జిల్లా అధ్యక్షులు పిడుగు శ్రీనివాసులు, సాకే నరేష , సాకేత్ హరి (ఎస్సీ సంఘం నాయకులు), చంద్రచర్ల హరి (బిసి సంక్షేమ సంఘం), యన్‌జిఓ లీడర్స్ శ్రీధర్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎంపికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అంగన్‌వాడి పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

- సిడిపిఒ భారతి

నార్పల రూరల్, జూలై 14 ప్రభాతవార్త

ఐసిడిఎస్ నార్పల ప్రాజెక్ట్ పరిధిలోని ఖాళీగా వున్న అంగన్ వాడి వర్కర్, హెల ్పర్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సిడిపిఒ ఎం.భారతి తెలిపారు. ఈ సందర ్భంగా ఆమె మాట్లాడు తూ ఆయా పోస్టులకు అర్హత వున్న వారు దరఖాస్తుల చేసుకోవాలన్నారు. మండల ంలోని జంగంరెడ్డి పల్లి అంగన్‌వాడి హెల్పర్ (ఒహెచ్ డిసేబుల్), పులుసలనూతల హెల్పర్ (ఒసి), తిక్కస్వామి వీధి-1 హెల్పర్ (బిసి-సి), తిక్కస్వామివీధి-2 హెల్పర్ (విహెచ్ డిసేబుల్), నడిమిపల్లి మినీ వర్కర్ (ఎస్‌టి)లకు కేటాయించినట్లు సిడిపిఒ తెలిపారు. అర్హతగల వారు నార్పల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాల యంలో దరఖాస్తులు అందచేయాలన్నారు. అభ్యర్థులు తమ వెంట అప్లికేషన్‌తో పాటు 10వ తరగతి మార్కుల జాబితా, స్టడీ, కుల దృవీకరణపత్రాలు, స్థానిక దృవీకరణ పత్రం, అభ్యర్థులు వితంతువులు అయితే వారికి సంబంది.చిన పత్రాలను దరఖాస్తుఫారంతో జత చేసి అందచేయాలని సిడిపిఒ తెలిపారు.

సిడిపిఒ భారతి

10రోజుల పాపకు కిమ్స్ సవేరాలో అరుదైన శస్త్ర చికిత్స

కార్డియాక్ అరెస్టు సవేరా ఆసుపత్రిలో చికిత్సతో ప్రాణధానం

అనంతపురం సిటీ, జులై 14 ప్రభాతవార్త

10 రోజుల పసిపాపకు తీవ్రమైన ఇన్‌ఫెక్షన్ సోకడంతో శరీరంలోని అవయవాలన్నీ దెబ్బతిని కార్డియాక్ అరెస్టు అయిన చిన్నారని కిమ్స్ సవేరాలో అరుదైన ఆపరేషన్ నిర్వహించి ప్రాణాలను కాపాడారు. నెలలు నిండక ముందే జన్మించిన చిన్నారికి కార్డియాక్ట్ అరెస్టు కావడంతో క్లిస్టతరంగా ఆరోగ్య పరిస్థితి మారిన పరిస్థితుల్లో సిపిఆర్ చేసి ఆ పాపను రక్షించారు. కిమ్స్ సవేరా ఆసుపత్రి సీనియర్ పీడియాట్రిస్ట్ డా.మహేష్ తెలిపిన వివరాల మేరకు కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన ఒక మహిళ ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో పాపకు జన్మనిచ్చారు. అయితే నెలలు నిండక ముందే తల్లికి రక్తపోటు ఎక్కువ కావడంతో 7వ నెలలోనే సిజేరియన్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాప పుట్టే సరికి ఒకటిన్నర కేజీలు మాత్రమే ఉండటంతో కొద్ది రోజులకే పాపకు ఇన్‌ఫెక్షన్ కారణంగా గుండె, ఊపిరి తిత్తులు, కాలెయం, కిడ్నీలు పనితీరులో భాగా దెబ్బతినడమే కాకుండా ప్లేట్‌లెట్స్ 9వేలకు పడిపోయాయి. దీంతో పాటు ఊపిరి తిత్తులో నిమ్ము చేరింది. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న 10 రోజు ల వయస్సు ఉన్న పాపను కిమ్స్ సవేరా ఆసుపత్రికి తీసుకొచ్చే సమ యానికి పాపకు బిపి కూడా తగినంతగా లేకపోవడంతోపాటు పలు ఆరోగ్య సమస్యలు ఉండటంతో ఆరు రోజుల పాటు వెంటిలేటర్‌పై ఉంచారు. ఇదే సమయంలో పాపకు కార్డియాక్ట్‌అరెస్టు అయింది. దీంతో విసిఆర్ చేసి గుండెను పని చేసేలా చేశామని పేర్కొన్నారు. సాధారణంగా అన్ని అవయ వాలు బాగున్న వారికి కార్డియాక్ట్ అరెస్టు అయితే కాపాడగలము. అన్ని అవయవాలు దెబ్బతిన్న వారికి కార్డియాక్ట్ అరెస్టు నుంచి కాపాడే అవకాశాలు తక్కు వగా ఉంటాయన్నారు. అదృష్ట వశాత్తు చిన్నారి గుండె పని చేయడం ప్రారంభమయ్యాయన్నారు. 20 రోజులపాటు చికిత్స అందించిన తర్వాత పూర్తి స్థాయిలో పాప కోలుకున్న తర్వాత డిశ్చార్జ్ చేశామన్నారు. రానున్న రెండేళ్లపా టు పాపను అత్య ంత జాగ్రత్తగా చూసుకోవాలని, పాప ఎదుగుదలకు నిరంతర పర్యవేక్షణ అవసరమని సూచించారు. చికిత్సలో పీడియాట్రిస్ట్ డా.శ్రీరామ్ కూడా పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు.

కిమ్స్ సవేరాలో చికిత్స పొందిన చిన్నారి

స్నాతకోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

బద్రతా ఏర్పాట్లపై చర్చిస్తున్న దృశ్యం

రామకృష్ణారెడ్డికి పుష్ప గుచ్చం అందిస్తున్న సిఐ నరేందర్‌రెడ్డి

ఎస్కేయూ,జూలై 14,ప్రభాతవార్త: శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటిలో ఈ నెల 17న జరిగే స్నాతకోత్సంకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరు కానున్న నేపథ్యంలో ఏర్పాట్లపై ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డితో అడిషినల్ ఎస్పి హనుమంతు, ఇగుకలపల్లి సిఐ నరేందర్‌రెడ్డి చర్చించారు. పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.పలు విద్యార్థి సంఘాలు గవర్నర్‌ను కలవనున్న నేపథ్యంలో ఏర్పాట్లు బందోబస్తు, రూట్ మ్యాప్ అంశంపై చర్చించారు.ఇటుకలపల్లి సర్కిల్ సిఐగా నూతనంగా బాధ్యతలు సీ ్వకరించిన నరేందర్‌రెడ్డి ఎస్కేయూ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ రామాకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్చాన్ని అందించారు.

మహిళల రక్షణకు పోరుయాత్ర

- జులై 28 నుంచి ఆగస్టు 8వ తేది వరకు రాష్ట్ర మహిళా జాతాలు - ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి

అనంతపురం అర్బన్, జులై 14 ప్రభాతవార్త

రాష్ట్రంలో మహిళలు, పిల్లలపై జరుగుతున్న హింసను వ్యతిరేకిస్తూ అఖిల భారత స్వాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో ఈ నెల 28 నుంచిరాష్ట్ర వ్యాప్తంగా పోరుయాత్రను చేపడుతున్నట్లు ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్దయర్శి డి.రమాదేవి తెలిపారు. శుక్రవారం అనంతపురంజిల్లాకేంద్రంలోని రేడియెంట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. దేశం, రాష్ట్రంలో మహిళలపై హింస రోజురోజుకు పెరిగి పోతోందన్నారు. ఈ హింసను నిర్మూలించాలని ఐద్వా ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేది నుంచి ఆగస్టు 8వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా రెండు మహిళా జాతాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నుంచి ఒక మహిళా జాతా, విశాఖపట్నం నుంచి మరొక మహిళా జాతాలు ప్రారంభిస్తామన్నారు. ఆగస్టు 8 వ తేదిన విజయవాడలో మహిళలతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతా ముగింపు సభకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ కార్యదర్శి బృందాకరత్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి.ప్రభావతి, రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీదేవి, జిల్లా అధ్యక్షురాలు శ్యామల పాల్గొన్నారు.

20న పిజిటి పోస్టులకు స్కిల్ టెస్ట్

అనంతపురం న్యూటౌన్, జులై 14 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పిజిటి ఇంగ్లీష్‌సబ్జెక్టుకు దరఖాస్తుచేసిన అభ్యర్థినీలకు 1:3 మేరకు అన్ని కేటగిరీల్లో (స్పోర్ట్స్ కోటా తప్ప) స్కిల్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. పిజిటి, ఇంగ్లీష్ సబ్జెక్టులో స్పోర్ట్స్ కోటా కు రిజర్వ్ చేసిన 1(ఒకటి) పోస్టుకు 1:3 మేరకు అర్హత గల అభ్యర్థులకు 20వ తేది సమగ్ర శిక్ష కార్యా లయం, అనంతపురంలో స్కిల్ టెస్ట్ నిర్వహించబడునని జిల్లా విద్యా శాఖ అధికారి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ నెల 17వ తేది సోమవారం సమగ్ర శిక్ష కార్యాలయంలో సర్టిఫికెట్ జెరాక్స్ కాపీలు అందజేయాలన్నారు.

వాలెంటీర్లంటే అంత అలుసు ఎందుకు పవన్ కళ్యాణ్

- వాలెంటీర్లకు క్షమాపణ చెప్పకుంటే మహిళల సత్తా చూపిస్తాం - వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీదేవి

అనంతపురం సిటీ, జులై 14 ప్రభాతవార్త

రాష్ట్రంలో వాలెంటీర్లపై అనుచితంగా మాట్లాడుతున్న పవన్‌కళ్యాణ్ వాలెంటీర్లంటే మీకెందుకంత అలుసు అని వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి ప్రశ్నించారు

04ATP03_04ATP03.qxd 14-07-2023 PM 10:59 Page 1

ఇళ్ల నిర్మాణానికి ఆర్డిటి తోడ్పాటు అభినందనీయం

- పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం - అర్బన్ ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, జులై 14 ప్రభాతవార్త

పేదలందరికీ ఇల్లు కట్టించాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయంలో ఆర్డిటి సంస్థ భాగస్వామ్యం అవుతుండటం అభినందనీయమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని లబ్దిదారులకు కురుగుంట్ల లే ఔట్‌లో 630 ఇళ్ల నిర్మాణానికి ఆర్డిటి సహకారంతో చేపట్టనున్న పనులకు శుక్రవారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆర్డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంఘా ఫెర్రర్‌తో కలిసి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలందరికీ సొంతింటి కలను సాకారం చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అర్బన్ నియోజకవర్గ పరిధిలో 23వేల మంది పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చామ న్నారు. అనేక మంది ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరుతుండటంతో ఆర్డిటి సహకారంతో 630 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టా మన్నారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ఆర్డిటి సంస్థ చేస్తున్న కృషి ఎంతో ఉందన్నారు. ప్రధానంగా ఆర్డిటి వ్యవస్థ విన్సెంట్ ఫెర్రర్ విద్య, వైద్యం, గృహ నిర్మాణాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని గుర్తు చేశారు. గతంలో కూడా తాను ఎంపిగా ఉన్న సమయంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో కురుగుంట వద్ద సైతం ఇళ్ల నిర్మాణాలు ఆర్డిటి సంస్థ చేపట్టిందన్నారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు రాష్ట్ర ప్రభుత్వం రూ.1.80 లక్షలు, మహిళా సంఘాల నుంచి రూ.35వేలు అందిస్తోందన్నారు. ఆర్డిటి సంస్థ ముందుకు వచ్చి ప్రతి ఇంటి నిర్మాణానికి రూ. 25వేలు బరిస్తోందన్నారు. గృహ నిర్మాణాలు ప్రారంభమయ్యాక, లబ్దిదారులు కూడా ఇందులో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రధానంగా ఈ నిర్మాణానికి ఆర్డిటి ముందుకు రావడంలో జిల్లా కలెక్టర్ గౌతమి ప్రత్యేక చొరవ చూపడం అభినందనీయమన్నారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు జరగాలంటే అందరూ సహకరించాలని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయ భాస్కర్ తోపాటు పలువురు నేతలు, కార్పొరేటర్లు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అనంత

పరిహారం అందించి రైతులను ఆదుకుంటాం

- చాగల్లు వరద కాలువపై ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సుడిగాలి పర్యటన

పెద్దపప్పూరు, జూలై 14 ప్రభాతవార్త

చాగల్లు వరద కాలువ భూములు కోల్పోయిన రైతులకు త్వరలోనే పరిహారం అందించి ఆదుకుంటామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మండలంలోని అమ్మలదిన్నె, నామనాంకపల్లి, షేక్‌పల్లి గ్రామాల మీదుగా చాగల్లు వరకు నిర్మాణంలో వున్న వరద కాలువపై ఆయన శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. గత ప్రభుత్వంలో చాగల్లు ప్రాజెక్ట్ నుండి అమ్మలదిన్నె వరకు నిర్మాణం చేపట్టిన వరద కాలువ పనులు అసంపూర్తిగా నిలిచిపో యిన విషయం తెలిసిందే. దీంతో ఆయా గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందుల్లో పడ్డారు. ఈ విషయంపై ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రెండు నెలల క్రితం పనులు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన పర్యటనలో భాగంగా కాంట్రాక్టర్లతో మాట్లాడుతూ రెండు నెలల్లో కాలువ పనులు పూర్తి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే వస్తున్నారన్న విషయం తెలుసుకున్న కొందరు రైతులు ఆయన వద్దకు వచ్చి కాలువ నిర్మాణంలో భూములు కోల్పోయామని ఇంత వరకు పరిహారం అందలేదని వాపోయారు. పరిహారం అందించి ఆదుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ పరిహారం అందని రైతుల జాబితా ప్రభుత్వానికి అందచేశామన్నారు. త్వరలోనే పరిహారం అందచేస్తామని హామి ఇచ్చారు. కాలువ నిర్మాణ పనులకు సహకరించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేమనాథరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపిపి బొందలదిన్నె రామిరెడ్డి, మాజీ ఎంపిపి రామ్మూర్తిరెడ్డి, వైసిపి జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, సీనియర్ నాయకులు వరదాయ పల్లి శివారెడ్డి, శ్రీఅశ్వత్థం ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జిల్లా యువజన నాయకులు యోగేశ్వర్‌రెడ్డి, అమ్మలదిన్నె రామచంద్రారెడ్డి, గార్లదిన్నె సింగిల్‌విండో అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

నిర్మాణంలో వున్న వరద కాలువ దృశ్యం

ప్రజా సంక్షేమ ప్రభుత్వం..

- నిస్వార్థంగా సేవ చేస్తున్న వాలెంటీర్ల మనోభావాలు దెబ్బతీస్తారా..? - వాలెంటీర్లలో ఎవరు తప్పు చేసినా ప్రభుత్వం ఉపేక్షించదు - జగనన్న సురక్ష ప్రజలకు రక్ష - ఎమ్మెల్యే మాలగుండ్లశంకర్‌నారాయణ

పెనుకొండ, జులై 14 ప్రభాతవార్త

మాది ప్రజా సంక్షేమ ప్రభుత్వమని పేదల సంక్షేమం ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 5వ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ప్రతి గడపకు పథకాలు చేరుస్తుంటే ఓర్వలేక పవన్ కళ్యాణ్ అవాకులు చవాకులు పేలుతున్నారని మండి పడ్డారు. సచివాలయ వ్యవస్థ మీద అవగాహన లేకుండా పవన్‌కళ్యాణ్ విమర్శలు చేస్తున్నారని అన్నారు. వాలెంటీర్ల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడారని, పైగా తన వ్యాఖ్యలను మళ్లీ సమర్థించుకుంటూన్నారని తెలిపారు. సచివాలయ వ్యవస్థ ఇలాగే కొనసాగితే జన్‌కు మరింత ఆదరణ పెరిగి తమకు మనుగడ ఉండదని ప్రతిపక్షాలు భయపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుట్టూరు శ్రీరాములు, నగర పంచాయితీ చైర్మన్ ఉమర్ ఫరూక్, వైస్ చైర్మన్ సునీల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్, తహశీల్దారు స్వర్ణ లత, మండల పార్టీ కన్వీనర్ నరసింహులు, నాయకులు రామ్‌మోహన్‌రెడ్డి, శ్రీరాములు, ఫరీద్, రగునాథరెడ్డి, సద్దాం, వెంకటేష్ నాయక్, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే

పట్టణ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న కమిషనర్

- సమస్యలపై సత్వర స్పందన - తనదైన మార్క్‌తో ముందుకెళుతున్న మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున

గుంతకల్లు టౌన్, జూలై 14 ప్రభాతవార్త

ఒక్కో అధికారికి ఒక్కో ప్రత్యేకత వుంటుంది. కొంతమంది సమస్యలకు మాటలతో పరిష్కారం చూపుతుంటారు. మరికొంత మంది ఆచరణతో పరిష్కారం చూపుతూ ప్రత్యేకతను చాటుకుంటుంటారు. రెండవ కోవకు చెందిన వారే గుంతకల్లు మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున. సమస్యలపై సత్వరం స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం కృషి చేస్తూ తనదైన మార్కుతో ముందుకెళుతున్నారు. పట్టణంలో ప్రధానంగా తాగునీరు. పారిశుద్ధ్యం, పైపులైన్ లీకేజి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. జూన్ 8న బాధ్య తలు స్వీకరించిన వెంటనే కమీషనర్ వాటిపై దృష్టి సారించి ఇంజనీరింగ్, పారిశుద్ధ్య సిబ్బందితో సమీక్ష నిర్వహించి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులు పనిముట్లు, స్పేయింగ్ మిషన్లు లేక ఇబ్బందులకు గురయ్యే వారు. కార్మికుల యూనియన్ నాయకులు ఈ విషయాన్ని కమీషనర్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఆయన చైర్‌పర్సన్ ఎన్.భవానితో మాట్లాడి ఆయా పనిముట్లను కొనుగోలు చేసి వారికి అందచేశారు. అలాగే ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణపై ప్రజలకు అవాహనతో పాటు తెల్లవారు జామునే ఆయా వార్డుల్లోని పారిశుద్ధ్య పనులు పర్యవేక్షిస్తూ కార్మికులకు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. అంతేకాకుండా అడ్మినిస్ట్రేషన్ కార్య దర్శులతో నిర్వహించిన సమీక్షలో ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలని ఆదేశించడం ఆయన నిబద్ధతకు నిదర్శనంగా చెప్పవచ్చు. కార్యాల యంలోని వివిధ శాఖలతో సమీక్ష నిర్వహిస్తూ లోటు పాట్లు తెలుసుకుంటూ వాటి పరిష్కారం దిశగా ముందుకు వెళుతున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాగే ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ పట్టణ సుందరీకరణకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున

ప్రజా సంక్షేమమే వైకాపా లక్ష్యం - ఎమ్మెల్యే పివి.సిద్దారెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

కదిరి, జులై 14 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని ఎ మ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని కంచుకోట శివాలయం స్ట్రీట్, ఎంజిరోడ్, వార్డు సచివాలయాలు రూరల్ మండల పరిధిలోని కదిరి బ్రాహ్మణపల్లి సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు పాల్గొని ప్రజా సమస్యలు అడిగి అనంతరం వివిధ రకాల దృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు తెలుసుకుని సత్వరమే పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్హత కలిగిన ప్రతి పేద వాడికి ఉచితంగా ప్రభుత్వ సేవలను అందజేయడం జరుగుతోందన్నారు. వివక్షతకు తావు లేకుండా అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ : రూరల్ మండల పరిధిలోని ఎర్రదొడ్డి గంగమ్మ దేవస్థానం లో 20 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి, జడ్పి చైర్పర్సన్ గిరిజమ్మ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజి మున్నీసా సాధిక్, కమిషనర్ శ్రీహరిబాబు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

దృవీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే జడ్పి చైర్‌పర్సన్

వాల్మీకుల పుట్టినిల్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ - ఉమ్మడి జిల్లాల వైకాపా నేతలు

పెనుకొండ, జులై 14 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి హయాం లోనే వాల్మీకులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందారని వాల్మీకుల పుట్టినిల్లు వైఎస్ఆర్ సిపి అని బోయ/వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పొగాకు రామచంద్ర పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని వాల్మీకులకు మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, మేయర్, మున్సిపల్ చైర్మన్లుగా వివిధ ముఖ్య పదవులలో నియమించారని పొగాకు రామచంద్ర తెలిపారు. శుక్రవారం మంత్రి ఉషాశ్రీచరణ్, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, పెద్దారెడ్డి, ఎమ్మెల్సీ సానిపల్లి మంగమ్మ, ఎంపిలు తలారిరంగయ్య, గోరంట్ల మాధవ్ జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, వైకాపా మ ఉఖ్య నేత, పెనుకొండ నియోజకవర్గ మాజీ సమన్వయ కర్త తదితరులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు.

పొగాకు రామచంద్రను అభినందిస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డితో పొగాకు రామచంద్ర

రామచంద్రను అభినందిస్తున్న జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

టిడిపి జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు వాఖ్యలపై మండిపడ్డ ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, జూలై 14 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు వాఖ్యలపై తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. స్థానిక నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ కాలవ శ్రీనివాసులు టిడిపి జిల్లా అధ్యక్షులుగా వుండి ఏమి ప్రయోజనమన్నారు. మీ టిడిపి పార్టీ సమావే శంలో తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి మీ పార్టీపై దుర్భాషలాడితే మీరు పార్టీ జిల్లా అధ్యక్షులుగా వుండి షోకాజు నోటీసు కూడా ఇవ్వలేక పోయారన్నారు. అది జె.సి ప్రభాకర్‌రెడ్డి మీకు ఇచ్చే విలువన్నారు. నీవు ఎమ్మెల్యే నోరు అదుపులో పెట్టుకో అని అంటున్నావు అదే మీ జె.సి ప్రభాకర్‌రెడ్డికి నోరు అదుపులో పెట్టుకో అంటే సరిపోతుంది కదా అని ఎద్దేవా చేశారు. మీరు తెలుగుదేశంలో వున్నప్పుడు జె.సి ప్రభాకర్‌రెడ్డి కాంగ్రెస్‌లో వున్నప్పుడు త్రిశూల్ మైనింగ్ గురించి మీరు తాడిపత్రి వచ్చి ధర్నా చేస్తానని చెప్పి జె.సి ప్రభాకర్‌రెడ్డి ఇంటిలో ఒక విందుకు హాజరు అయ్యారా లేదా దీనికి సమాధానం చెప్పాలన్నారు. మీకు ఇక్కడ విషయాలు తెలియవు అనవసరంగా వచ్చి తెలియని విషయాలు మాట్లాడి నన్ను నిర్బంధిస్తానంటే సహించేదిలేదన్నారు. మీ గుట్టంతా నా చేతిలో వుందన్నారు. మీ గుట్టు విప్పితే మీరే ఇబ్బంది పడతారన్నారు. ఒక విలేకరిగా వుంటూ 200 కోట్లు ఎలా సంపాదించావు దీనికి సమాధానం చెప్పాలన్నారు. ఎంతో మంది నీ బినామీల పేర్ల మీద ఆస్తులు వున్నాయన్నారు. నోరు అదుపులో పెట్టుకోక పోతే మీ గుట్టు విప్పుతానన్నారు. గన్నె వారి పల్లికాలనీకి వెళ్లి చింబిలి రమణను కలిసి పరామర్శించావు, ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది అందులో గాయ పడ్డారు. ఉద్దేశ్యపూర్వకంగా మేము చేసింది ఏమి లేదన్నారు. అందుకే పెద్దలు ఒక సామెత చెబుతారు నోరు బాగుంటే ఊరు బాగుంటుందని ఎమ్మెల్యే పెద్దారెడ్డి పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

హిందూపురం అంటే నాకు ప్రత్యేక అభిమానం

- బిజెపి నాయకులతో పురందేశ్వరి

హిందూపురం, జూలై 14 ప్రభాతవార్త

హిందూపురం నుండి భారతీయ జనతాపార్టీ నాయకులు విజయవాడ వెళ్లి శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న పురందేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిశారు. హిందూపురం పర్యటనకు రావాలని మినిస్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి, బిజెపి విశేష సంపర్క్ అభియాన్ రాష్ట్ర కన్వీనర్ మేడికుర్తి హరి, సుబ్రమణ్యం ఆహ్వానించారు. దీనిపై స్పందించిన పురందేశ్వరి తనకు హిందూపురం అంటే ప్రత్యేక అభిమానం వుందని త్వరలో తప్పకవస్తానని పేర్కొన్నారు. హిందూ పురం పార్లమెంట్ పరిధిలోని పార్టీ స్థితిగతులపై ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిసింది. అనంతరం శాలువా కప్పి జ్ఞాపికను అందచేసి సన్మానించారు.

జ్ఞాపికను అందచేస్తున్న బిజెపి నాయకులు

టిడిపి నాయకులపై దాడి హేయమైనచర్య

- టిడిపి జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు

తాడిపత్రిఅర్బన్, జూలై 14 ప్రభాతవార్త

టిడిపి నాయకులపై దాడి హేయమైన చర్యని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని గన్నెవారి పలికాలనీకి చెందిన మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ చింబిలి వెంకటరమణను పరామర్శించేందుకు శుక్రవారం ఆయన తాడిపత్రికి వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చింబిలి వెంకటరమణపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి అనుచరులు కొంత మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై గొడవలకు తెగబడుతున్నారన్నారు. వైద్యం కోసం ప్రభుత్వాసుపత్రికి వెళితే బలుపులు ఆపి మరీ కొడుతున్నారన్నారు. ఇది ఎక్కడి న్యాయమన్నారు. స్థానిక ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడిని ప్రోత్సహిస్తున్నారన్నారు. ముఖ్యంగా పోలీసులు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ఆయన కోరారు.

మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు

గృహ నిర్మాణ పురోగతిలో స్టేజ్ కన్వర్షన్ తప్పనిసరి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, జూలై 14 ప్రభాతవార్త

సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం అర్హులైన లబ్దిదారులకు మంజూరు చేసిన ఇంటి స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్దిదారుల్లో అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో హౌసింగ్ లేఅవుట్లో జరుగుతున్న గృహ నిర్మాణ పురోగతిపై సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా ఈ నెలాఖరు వరకు మొత్తం 19,193 పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించగా ఇప్పటి వరకు 15,976 ఇళ్లు పూర్తి అయ్యాయన్నారు. మిగిలిన 3,222 ఇళ్లు రెండు వారాల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆగస్టు మాసంలో సామూహిక గృహ ప్రవేశాలు జరగనున్నందున హౌసింగ్ అధికారులు పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. 65 సిఎస్ఎంసి ద్వారా మంజూరైన 8,223 ఇళ్లకు సంబంధించి లైఅవుట్లకు మ్యాపింగ్, జియో టాకింగ్, మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి కేశవనాయుడు, హౌసింగ్ డిఇ లక్ష్మి నారాయణమ్మ, జెడ్‌పి సిఇ భాస్కర్‌రెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్సీ న్‌బాష, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి

ఇన్‌చార్జ్ మినిస్టర్‌కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, జులై 14 ప్రభాతవార్త

పుట్టపర్తిలో జిల్లా స్థాయి రివ్యూ మీటింగ్‌కు హాజరైన ఇన్‌చార్జ్ మినిస్టర్ గుమ్మనూరు జయరామ్‌కు శుక్రవారం కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం పార్టీ అభివృద్ధి విధి విధానాలపై చర్చించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు ఉన్నారు.

ఇన్‌చార్జ్ మంత్రికి పుష్పగుచ్చం అందజేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

ఏనాడైనా అధికార పార్టీపై విమర్శలు సందర్శించారా..?

- ఇప్పటికే కొన్ని మండలాలు పర్యటించని కమిటీ సభ్యులు - అందరికీ అక్షింతలు వేసిన చంద్రబాబు..?

శింగనమల, జులై 14 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గం టీడీపీ ముఖ్య నేతలు, ద్విసభ్య కమిటీ సభ్యులు, పార్టీ మండల కన్వీనర్లు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు, ఇతర ముఖ్య నేతలతో మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శుక్రవారం టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన అందనినీ విడివిడిగా నియోజక వర్గంలోని పార్టీ పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ కార్యాలయం నుంచి 24 మందికి పిలుపు రాగా 22 మంది హాజరైనట్లు తెలుస్తోంది. అనంతరం నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఇంత వరకు మీరు పార్టీకి చేసిందేమీ లేదు, కేవలం ఓటరు వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్‌లో తప్పా ఇప్పటికీ కొన్ని మండలాల్లో పార్టీ కార్యక్రమాలు నిర్వహణ కొరకు వెళ్లలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. విబేదాలతో పార్టీ కార్యక్రమం నిర్వహించడం ఏమిటి, నా ఫీడ్ బ్యాక్ నాకుంది. నియోజకవర్గం వ్యాప్తంగా టీడీపీ క్యాడర్ బలోపేతంగా ఉంది. విబేదాలను పక్కన పెట్టి అందరూ కలిసి ఐక్యమత్యంగా పార్టీ కోసం పని చేయాలన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి నాయకుడిని, కార్యకర్తను గుర్తు పెట్టుకుంటానని అన్నట్లుఆయన తెలిసింది. చివరలో నార్పల మండల పరిస్థితి ఏమిటని ఆ మండల సీనియర్‌నేతను అడగడంతో ఆయన అన్ని మండలాలలాగానే మా మండల పరిస్థితి ఉన్నట్లు తెలిపినట్లు తెలుస్తోంది

డాక్టర్ వైఎస్సార్ అగ్రి, వెటర్నరీ టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం

కదిరి, జూలై 14, ప్రభాతవార్త : కదిరి మున్సిపల్ పరిధిలోని హిందూపురం రోడ్డు సమీపంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అగ్రి, వెటర్నరీ టెస్టింగ్ ల్యాబ్‌ను శుక్రవారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ఇందులో భాగంగా ప్రతి రైతుకు అందుబాటులో ఉండేలా ప్రతి నియోజకవర్గానికి అగ్రి టెస్టింగ్ ల్యాబరేటరీని నిర్మాంచారన్నారు. అత్యాధునిక పరికరాలను ఉపయోగించి సాయిల్ టెస్టింగ్ అండ్ సీడ్ అండ్ మెడికల్ ల్యాబ్ టెస్టింగ్ నిర్వహించబడు తుందన్నారు. పశువులకు సంబంధించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఈ ల్యాబరెటీరీ నందు నిర్వహించబడతాయని రైతులు, పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అగ్రిబోర్డు ఛైర్మెన్ రమణారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఏడిఏ సత్యనారాయణ, వ్యవసాయ అధికారులు షాదాబ్, శ్రీనివాసరెడ్డి, లక్ష్మీప్రియ, భరణీకృతి, భారతి, జోత్స్నతో ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

వాల్మీకి కులస్థుల అభ్యన్నతికి కృషి

-పొగాకు రామచంద్రను సన్మానించిన పామిడి వీర

పామిడి, జులై 14 ప్రభాతవార్త

వాల్మీకి కులస్థుల అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడుతోందని ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు పేర్కొన్నారు. వాల్మీకి కార్పొరేషన్ చైర్మెన్‌గా ఎన్నికైన పొగాకు రామచంద్ర శుక్రవారం రాత్రి పామిడి వీరాంజనేయులు స్వగృహానికి చేరుకోగా ఆయనకు ఏడిసిసి బ్యాంకు చైర్మెన్ లిఖిత, మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు పుష్పగుచ్చాన్ని అందజేసి ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజకు ఆర్థికంగా చేయూతనందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వాల్మీకి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. వాల్మీకి కార్పొరేషన్ చైర్మెన్‌గా ఎన్నికైన పొగాకు రామచంద్రకు అభినందనలు తెలియ